సూర్య
17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 30 మే 2024 | పేజీలు 8

## వైభవంగా వేణుగోపాల స్వామికి ధ్వజారోహణం



8 లో..

# ఇక దేవుని వంతు..



- కౌంటింగ్‌కు దగ్గర పడుతున్న సమయం
- దేవునిపై భారం వేసిన అభ్యర్థులు
- గెలిస్తే పెద్ద మొత్తంలో హుండీలో జమ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గ మినహా అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంతంగా జరిగాయి. ఐదేళ్లకు ఒక మారు వచ్చే ఎన్నికల పండుగ ప్రశాంత వాతావరణంలో జరగడం అటు అధికారులకు, ఇటు ప్రజలకు ఊరటనిచ్చింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినది మొదలు పోలింగ్ వరకు సుమారు 57 రోజులు అభ్యర్థులు తమ తమ నియోజకవర్గాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ ఓట్లను అభ్యర్థించారు. ఒకపక్క మండుతున్న ఎండ, మరోపక్క ఉక్కపోతులతో అభ్యర్థులు భరించి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. అభ్యర్థులు నియోజకవర్గాల్లో తమ నామినేషన్లను సమర్పించడానికి పెద్ద ఎత్తున నాయకులు, అనుచర గణంతో వెళ్లి తమకు ఇష్టమైన దేవుళ్లకు పూజలు చేసి నామినేషన్ పత్రాలను దేవుళ్ళ ఎదుట పెట్టి తిరిగి ఆ నామినేషన్లను అధికారులకు సమర్పించారు. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఓటర్లే దేవుళ్ళు అని సంబోధించి ఓటర్లను ఆకర్షించారు. అభ్యర్థులు వ్యయ ప్రయాసలకోర్చి ప్రసారంలో మునిగిపోయారు. మే 13 తేదీ రానే వచ్చేసింది. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మొదలైంది. పోలింగ్ ప్రక్రియ జిల్లాలో సజావుగా జరిగే ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఓటర్లతో పని ముగిసిపోయింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన మరుసటి రోజు నుంచి తమ తమ నియోజకవర్గాల్లో మండల స్థాయి నాయకుల దగ్గర తమకు అనుకూలంగా పడిన పోలింగ్ బూత్ వివరాలను తెప్పించుకుని లెక్కలు వేసుకున్నారు. గణాంకాల వివరాలను సేకరించుకుని తమ విజయానికి ఢోకా లేదని లోలోపల అభ్యర్థులు సంబరపడిపోయారు. మరుసటి రోజు నుంచి కొందరు అభ్యర్థులు విదేశీ పర్యటన, ఇతర రాష్ట్రాల పర్యటనలో మునిగిపోయారు. బయట ప్రాంతాలకు వెళ్లి విశ్రాంతి తీసుకోవాలన్న కోరికతో కొంతమంది అభ్యర్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కార్యకర్తలకు అందుబాటులో లేకు ండా వెళ్ళిపోయారు. మరి కొంత మంది అభ్యర్థులు ఏది ఏమి జరిగిన ప్పటికీ స్థిరంగా తమ నియోజకవర్గానికి పరిమితం కావాలని నిశ్చయించుకుని ఉండిపోయారు. ఇక గెలుపోటములు

మిగతా 2లో

# నా రూటే సపరేటు



**అమరావతి, మేజర్‌న్యూస్:** శిల్పారామంలో ఆయన ఓ చిరు ఉద్యోగి. అయితే ఆయన చెప్పిందే అధికారులు, ఉన్నతాధికారులు ఆ పైస్థాయి పెద్దలు అందరూ వినాలి. లేకుంటే అన్నిట్లో తానై ఆ అధికారులు, ఉన్నతాధికారులు పెద్దల పని పడతాడు. నా రూటే సఫ రేటు అన్న తరహాలో శిల్పారామం ఏవో వ్యవహరిస్తాడు. ఇంతవంకు బాగానే ఉంది. కానీ ఆ ఉద్యోగి శిల్పారామంలో ఆడిందే ఆట.. పాడింది పాట. గత ఎనిమిదేళ్లుగా ఇదే తంతు కొనసాగుతోంది. ఒకే దగ్గర ఇన్ని సంవత్సరాలు ఆ వ్యక్తి పనిచేస్తున్నాడంటే ఎవరికైనా అనుమానమే కలుగుతోంది.. అందకని ఈ మధ్యకాలంలో ఒక రెండు నెలలు కడపకు బదిలీ చేసుకొని తిరిగి అదే స్థానానికి తిరిగి వచ్చి శిల్పారామంలో అడుగు పెట్టాడు. అంతే ఇక ఆ ఉద్యోగికి తిరుగేలేదు. ఆయన శక్తి ఏనుగుంత శక్తిగా మారింది. దీంతో శిల్పారామంలో ఏవో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ శిల్పారామం రూపురేఖలను ధ్వంసం చేయిస్తూ భవిష్యత్ తరాల పర్యాటకులకు మాయని మచ్చగా చేస్తున్నాడ నటంలో ఎటువంటి సందేహం లేదు. ఏవో చేస్తు



న్న అవినీతి, అక్రమాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు మీ దిక్కున్న చోట చెప్పుకోండి నాకేం సంబంధం లేదు అంతా ఆ పెద్దల దయతోనే జరుగుతుందని బాధిత పేద చేతి వృత్తి కళాకారులు, పర్యాటకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. నా వెనుక అధికారులు, ఉన్నతాధికారులు, ఆ పైస్థాయి పెద్దలు ఉన్నారని చెబుతున్నాడంటే అతడు ఏ స్థాయిలో శిల్పారామంలో విధులు నిర్వహిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. దీనిపై సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులుచ ఆ పైస్థాయి పెద్దలు స్పందించి అతనిపై తగు విచారణ జరపాలని బాధిత, పర్యాటకులకు న్యాయం చేస్తారని ఆశిద్దాం. దీనిలో భాగంగా బాధిత చేతి వృత్తి కళాకారులు, పర్యాటకులు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... ప్రపంచ పర్యాటకులను ఆహ్లాద కరమైన వాతావరణంలో ఉత్సాహంగా ఉంచేందుకు, అలాగే పేద చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించి

- శిల్పారామంలో ఏఓ ఆడిందే ఆట.. పాడిందే పాట
- నాకేం తెలుసు... అంతా అధికారులు ఉన్నతాధికారులు, ఆపై పెద్దలదే
- ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఆస్తులు ఒకరు, ఇద్దరు ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం
- పట్టించుకోని ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం
- వెంటనే ప్రభుత్వ పర్యాటక శాఖ అధికారులు ఉన్నతాధికారులు, ఆపై పెద్దలు స్పందించి ఏవోపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పర్యాటకులు, బాధిత పేద చేతి వృత్తి కళాకారులు స్థానికులు విజ్ఞప్తి
- ఆ దిశగా ఉన్నతాధికారులు అడుగులు వేసి స్పందిస్తారని ఆశిద్దాం

వారిని ఆర్థికంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆదుకునేందుకు, పాత జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తిరుచానూరులో నాటి రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ శిల్పారామంను నిర్మించిన విషయం అందరికీ విధితమే. అయితే దాని బాగోగులను అంతేకాకుండా శిల్పారామానికి వచ్చిన పర్యాటకులకు

మిగతా 2లో

## ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జూన్ 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను బుధవారం న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్. భారత ఎన్నికలసంఘం మార్గదర్శ కాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంట్టున్న చర్యలను సమీక్షించగా చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో ఎన్ఐసి నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్, ఎస్పి మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు వీరితో పాటు పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, పూతల పట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట శివ, చిన్నయ్య, మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు



4 లో

# నా రూటే సపరేటు

(మొదటిపేజీ తరువాయి)

చేతివృత్తి కళాకారులకు స్థానిక ప్రజలు యువతీ యువకులు చిన్నారులకు వారికి అవసరమైన సకల సౌకర్యాలను చూసుకునేందుకు ఓ పరిపాలన అధికారిని ప్రభుత్వం నియమించింది. అయితే ఆ అధికారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేద చేతివృత్తి కళాకారులను, పర్యాటకులకు, స్థానికులకు చుక్కలు చూపిస్తున్నాడు. కోటీశ్వరులకు పెద్దోళ్లకు వంగి వంగి దండాలు పెడుతూ వారి ఆశీస్సులతో ఆయన పాలన మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. శిల్పారామంలో ఆయన ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందన విధులు నిర్వహిస్తున్నాడు. దీంట్లో భాగంగా 2024 ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం శిల్పారామంలో ఆర్ట్స్ క్రాఫ్ట్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ ఓ టెండర్ను పిలిచింది. దీని ప్రకారం పేద చేతి వృత్తి కళాకారులు వారు తయారు చేసిన ఆధ్యాత్మిక ఫోటోలు సంబంధించి ఎంపోరియంను పెట్టుకునేందుకు అవకాశం కల్పించింది. దీనికి సంబంధించి అన్ని ఫార్మాలిటీస్ ఆన్‌లైన్‌లోనే జరిగింది. అయితే ఈ టెండర్‌కు ఒకరిద్దరు నుండి దరఖాస్తులు అందినట్లు సమాచారం.

అయితే ఇంతటి మహా నగరంలో అది తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి సమీపంలో శిల్పారామంలో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టుకునేందుకు ఇద్దరు వ్యక్తులే రావడం వెనుక దాగి ఉన్న రహస్యం ఏమిటో తెలియడంలేదని బాధిత చేతివృత్తి కళాకారులు, స్థానికులు, పర్యాట కులు నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు. ఇదంతా తానై ఏవో విధులు నిర్వహిస్తున్నాడని, ఆయ న చెప్పింది అధికారులు, ఉన్నతాధికారులు, చివరికి ఆపైస్థాయి పెద్దలు వినాల్సిందే. లేకుంటే ఆయన సత్తా ఏమిటో చూపిస్తాడు. ఉదాహరణకు గత ఎని మిది సంవత్సరాలుగా శిల్పారామంలో ఏవోగా తిష్ట వేసుకొని కూర్చున్నాడు. పేరుకు మాత్రమే ఈ మధ్య కాలంలో ఒక రెండు నెలలు బదిలీ పేరుతో కడపకు వెళ్లి తిరిగి అదే స్థానానికి తిరిగివచ్చాడు. ఇదివరలోనే శిల్పారామంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడంలో కాస్త గందరగోళం ఏర్పడి ఘర్షణ వాతావరణం కూడా చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది.. అంతేకాకుండా తనకు నచ్చిన వాళ్లకి శిల్పారామంలో రూములు లీజుకు ఇవ్వడం, నచ్చని వారికి రెట్టింపు ధరలు చెప్పి అక్కడి నుండి పంపిస్తున్న నేపథ్యం. ఇతని వల్ల ఒకపక్క శిల్పారామంలో పేద చేతివృత్తి కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కోటీశ్వరులకు మాత్రం ఏవో తొత్తుగా పనిచేస్తున్నాడని పలు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ అధికారులు ఉన్నతాధికారులు ఆ పైస్థాయి పెద్దలు వెంటనే స్పందించి ఏవోపై తగు విచారణ జరిపి బాధిత పేద చేతివృత్తి కళాకారులకు, పర్యాటకులకు, స్థానికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు స్పందించి అతనిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం. అంతేకాకుండా టెండర్‌లో పేద చేతివృత్తి కళాకారులకు జరిగిన అన్యాయం, ఆయన హయాంలో జరిగిన జరుగుతున్న అవినీతి అక్రమాలపై కూడా పూర్తి దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధిత పేద చేతివృత్తి కళాకారులు, పర్యాటకులు, స్థానికులు విజ్ఞప్తి చేయడం కోసం మెరుపు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఉన్నతాధికారులు స్పందిస్తారని ఆశిద్దాం.




# ఇక దేవుని వంతు...

(మొదటిపేజీ తరువాయి)



దైవాధీనమని భావించి కౌంటింగ్ ప్రక్రియకు రోజులు లెక్కించుకుం టున్నారు. కౌంటింగ్ ప్రక్రియ తేదీ దగ్గర పడడంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి. ఇక దేవుడే తమను రక్షించాలన్న భావనతో అభ్యర్థులు దేవుడిపై భారమేసి ప్రతిరోజు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక దేవుని వంతు మొదలు కావడంతో ఈవీయంలో దాగివున్న ఓటర్ల భవితను ఆ దేవుడు ఎవరికి అభయమిస్తాడో అని పలువురు అభ్యర్థులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియపై అభ్యర్థుల తలరాతలు దేవుడే నిర్ణయిస్తారని నియోజకవర్గాల ఓటర్ల దేవుళ్ళు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే.. ఉక్కు పాదంతో అణచి వేస్తాం..!

**- చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవు...! ఎస్ఐ చిరంజీవి**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తూ ఎవరైనా అల్లర్లకు పాల్పడితే ఉక్కు పాదంతో అణిచివేస్తామని రామచంద్రపురం మండల ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. బుధవారం రాయలచెరువు, కుప్పం బాదురు, పరమాల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉందందున బాణసంచా కాల్చడం, సంబరాలు జరుపుకోవడం నిషేధించడం అన్నారు. ఎస్సై మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సహా ప్రతి ఒక్కరు రామచంద్రపురం మండలంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులు గుంపులుగా కూడకూడదన్నారు. సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర రక్షణ బలగాలతో పాటు స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.



# ఉపాధి పనులను పీడీ ఆకస్మిక తనిఖీ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను తిరుపతి డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.మండలంలోని నెలుబల్లి గ్రామ పంచాయతీ నందు టెంకాయతోపు గ్రామంలో ఉపాధి హామీ పనులను అయన పరశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి పనులలో కూలీలు ఎక్కువగా పెంచాలని, పని చేసే ప్రతి కూలీ కి 300 రూపాయలు వేతనాలు తగ్గకుండా కొలతల ప్రకారం పని చేయాలని వారు సూచించారు.పనిచేసే ప్రదేశంలో కూలీలకు సౌకార్యాలు ఉండేలా చూసుకోవాలని వారు అన్నారు.అయన వెంట జె. ఈ భాస్కర్ రావు, క్షేత్ర సహాయకులు తిరుపాల్ ఉన్నారు.

# శివయ్య సేవలో రాంగోపాల్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం కోసం ఎమ్మెల్సీ పార్టీ జోన్ ఫోర్ అబ్జర్వర్ రాంగోపాల్ రెడ్డి విచ్చేశారు. వారికి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువా రెడ్డి ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి ఈశ్వర ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ ని గురుదక్షిణామూర్తి వద్ద ఆలయ అధికారులు. వేద పండితుల ఆశీర్వచనం శ్రీకాళహస్తీశ్వర శేష వస్త్రముతో సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతి రెడ్డి వారి గురవా రెడ్డితో పాటు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు. మండల పార్టీ అధ్యక్షులు జి కామేష్ యాదవ్. పార్లమెంట్ బీసీ కార్యవర్గ కార్యదర్శి ఎంఎస్ రెడ్డి. మండల బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి. మునిరెడ్డి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు. యాదవ్ పార్టీ నాయకులు మణికంఠ రెడ్డి, సోమశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అర్జును తపస్సు



**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలం తయ్యూరు పాయకట్టు అంకనపల్లి వద్ద వెలిసిన ద్రౌపతి ధర్మరాజుల ఆలయ బ్రహ్మోత్సవంలో భాగంగా బుధవారం అర్జునుడు తపస్సు ఘనంగా నిర్వహించారు. అర్జునుడు, శివుడు యుద్ధ సన్నివేశం కళ్ళకు కట్టినట్టుగా కళాకారులు చూపించారు. అనంతరం అర్జున వేషధారి భక్తి పాటలతో భక్తులను అలరించారు. సంతానం లేని మహిళలు తపస్సు మాను చుట్టూ ప్రదర్శనలు చేసి సంతాన ప్రసాదించండి అని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల్లో ఊరేగించి, భక్తులకు అన్నదానం నిర్వహించారు. అర్జున తపస్సు ఘట్టానికి ఉభయ దారులుగా డిసెంబర్ శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ధర్మకర్త లింగారెడ్డి, నిర్వాహకులు రామనాథరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, దాము ఆచారి, నటరాజ ఆచారి, నరసింహుల నాయుడు, నాగమణి, జనార్ధన్, ధనుంజయ, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా దుర్యోధన వధ

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని చీకూరుపల్లిలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం ఆఖరి ఘట్టం దుర్యోధన వధ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కృష్ణ, భీమ, దుర్యోధన పాత్రధారులు తమ పాటలు పద్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా చీకూరుపల్లి గ్రామానికి చెందిన వల్లేమ్మ వాళ్ళ వెంకటేష్,సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ దినం అన్నదానం చేసిన వారు పామినివాండ్ల ఊరుకు చెందిన చీకూరు విమలమ్మ చంద్రయ్య కుటుంబ సభ్యులు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి చీకూరు పల్లి, కె.జి.సత్రం, సీఆర్ కాలనీ, కల్లూరుపల్లి, కాటప్పగారిపల్లి, పామినివాండ్లఊరు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజేంద్రప్రసాద్‌కు జిల్లా నేతల పుట్టినరోజు శుభాకాంక్షలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ పుట్టినరోజును పురస్కరించుకుని విజయవాడలో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్,రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి కుప్పాల మురళి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి చింతా కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏపీపీజీఈ సెట్ పరీక్షలు

**పరీక్షల కీ విడుదల చేసిన వీసీ శ్రీకాంత్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిఇసెట్-2024 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీలో ఉపకులపతి, సెట్ ఛైర్మన్ ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి బుధవారం కీని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29,30 31 తేదీలలో మూడు రోజులు పాటు ఏపిపిజిఇసెట్ పరీక్షలు జరుగుతాయని, మొత్తం 13 సబ్జెక్టులలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఏపిపిజిఇసెట్ కన్వీనర్ ఆచార్య టి.రమాశ్రీ మాట్లాడుతూ ఏపిపిజిఇసెట్ ఎంట్రన్స్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమైనాయని, జరిగిన పరీక్షలలో ఫార్మసీ, జియో ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో రాష్ట్ర వ్యాప్తంగా 20కేంద్రాల లో 5095మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దివాకర్ రెడ్డి, ఆచార్య మల్లికార్జున రావు పాల్గొన్నారు.




## అంకురలో ఐదేళ్ల బాలుడికి అరుదైన శస్త్ర చికిత్స

**డైరెక్టర్ డాక్టర్ వంశీ కృష్ణ**





**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్విలియన్ - బార్ రే అనే వ్యాధితో అవస్థలు పడుతున్న 4 సంవత్సరాల 8 నెలల బాలుడికి అంకుర ఆసుపత్రిలో అత్యాధునిక ఆక్సిజన్ థెరపీ మెకానికల్ వెంటిలేషన్‌తో అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతంగా చేపట్టి బాలుడి ప్రాణాలు పరిరక్షించినట్లు ఆ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం రేణిగుంట రోడ్డులోని అంకుర ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్య గుండంతో కలిసి ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాకు చెందిన భాస్కర్ శ్రీకాళహస్తిలో జైలు శాఖలో భాస్కర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన కుమారుడు మోక్షజ్ఞ గత కొన్ని రోజులుగా జిపిఎస్ ఫారిన్ సెర్వికో బ్ రాచియల్ వేరియంటితో బాధపడుతున్న బాలుడును వారి తల్లిదండ్రులు అంకుర ఆసుపత్రిని సంప్రదించారన్నారు. క్రిటికల్ కండిషన్లో ఉన్న బాలుడును వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి బాలుడికి గ్విలియన్ బారర్ సింద్రోమ్‌గా వైద్యులు నిరాధరించారు. అంకుర ఆసుపత్రిలోని పీడియాట్రిక్స్ వైద్యుల బృందం ఆ బాలుని పరీక్షించి మల్టీ డిస్ప్లేనరీ టీం ఆ బాలుడికి అనుదిన శాస్త్ర చికిత్స అందించారు. క్రిటికల్ కండిషన్ లో ఉన్న అతనికి శ్వాస ఆక్సిజన్ తెరపితో పాటు ఏడు రోజులు మెడికల్ వెంటిలేషన్ ద్వారా వైద్యం అందించామన్నారు. ప్రముఖ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో నిపుణులైన పీడియాట్రిక్స్ వైద్య బృందం ఆ బాలుడికి అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడారని తెలిపారు. ప్రస్తుత బాలుడు ఆరోగ్య పరిస్థితి బాగుందని, కోరుకుంటు న్నాడని వెల్లడించారు. అంకితభావం గల పీడియాట్రిక్ వైద్య బృందం, అత్యాధునిక వైద్య పరికరాలు, సరికొత్త సాంకేతికతతో కూడిన ఆపరేషన్ థియేటర్లు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ద్వారా ఇది సాధ్యమైంది అన్నారు. గర్భవతులు బాలింతలు చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై అంకుర ఆసుపత్రిలో మెరుగైన వైద్యం లభిస్తుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని గర్భవతులు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ పార్థసారథి డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ పృద్వి, బాధిత బాలుడు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అంటు వ్యాధులు ప్రబలకుండా

## జాగ్రత్తలు తీసుకోవాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పురపాలక సంఘ పరిధిలో ఉన్న 12 సచివాలయ సిబ్బంది శానిటరీ సెక్రటరీలు ఏఎన్ఎంలు, ప్లానింగ్ సెక్రటరీలతోఆయన సమావేశం నిర్వహించారు. కాలువల్లోని మురుగు నీరు రోడ్లపై రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్త నిల్వలు ఉండకుండా చూడాలన్నారు. ఏఎన్ఎంలు సెక్రటరీలు డోర్ టు డోర్ తిరిగిప్రజలకు అనారోగ్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఈ రూపేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### గాండ్ల విద్యార్థులు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలకు

## దరఖాస్తులు చేసుకోండి





**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా గాండ్ల కులస్తుల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోపు రాష్ట్ర సంఘం తరపున గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలను పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.షణ్ముగం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ గ్రోసు.గోపాలయ్య మెమోరియల్ పేరిట గోల్డ్ మెడల్ బహుమతి ప్రధానం జూన్ నెల 16-06-24 (ఆదివారం) నెల్లూరు పట్టణంలో నిర్వహించ బడుతుందన్నారు.

ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా గాండ్ల కులస్తుల విద్యార్థిని విద్యార్థులు మార్చి 2024లో 10వ తరగతి, ఇంటర్ మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన వారు (ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ)లలో చదివిన వారు మాత్రమే స్వర్గీయ గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్‌కు దరఖాస్తులు చేయడానికి అర్హులన్నారు. కనుక గాండ్ల కులస్తులు ఈ గోల్డ్ మెడల్ కు దరఖాస్తులు చేయడానికి ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోపు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.షణ్ముగం, జిల్లా ఉపాధ్యక్షులు మత్యం అశోక్ కుమార్, ఏ.ఆర్.కుమార్ లకు నేరుగానీ, వాట్సప్ నంబర్లు 94400 89514, 94402 66748, 97012 13262 లతో సంప్రదించాలను కొనే వారు విద్యార్థులు మార్కుల ధృవీకరణ, ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు పంపుకోవాలన్నారు.

## రూ.లక్ష విలువ గల అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం

**ద్విచక్ర వాహనం సీజ్ : నిందితుడు అరెస్ట్**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** లక్ష రూపాయల విలువ చేసే అక్రమ కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని నిందితుని అరెస్ట్ చేసినట్టు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు రాబడిన కచ్చితంగా సమాచారం మేరకు చిత్తూరు తేనబండ ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ముళ్ళ పొదల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన లక్ష విలువచేసే కర్ణాటక మద్యాన్ని, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని ఎస్సీ కాలనీకి చెందిన లోకేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో నిందితుడు లోకేష్ పై పూతలపట్టు చిత్తూరు వన్ టౌన్ టూ టౌన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. గత ఫిబ్రవరి నెల సత్ప్రవర్తన నిమిత్తం తాసిల్దార్ వద్ద లోకేష్ ను బైండోవర్ చేయడం జరిగింది ప్రస్తుతం అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ ఉలసయ్య ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ బాబు కానిస్టేబుల్ తవ్వరాజ్, హరిప్రసాద్, శ్రీనివాసులు స్టీఫెన్, జగన్నాథం సిబ్బందికి డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి నగదు రివార్డును అందించడంతో పాటు అభినందించారు.




మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న చిత్తూరు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావు

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల అనంతరం విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసాదరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చిత్తూరు పార్లమెంటు స్థితిగతులకు సంబంధించిన అంశాలను పై కూడా ఆరా తీశారు. టిడిపి అధినేత. అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు పరిస్థితులను బాబుకు తెలియజేశారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి ఘనంగా స్వాగతం పలుకుదాం

**- బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో చివరి దశ సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగించుకుని 30వ తేదీ నేరుగా తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంనకు ప్రత్యేక విమానంలో చేరుకొంటారు. తదుపరి ఎయిర్పోర్ట్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలును కలుసుకుంటారు. తరువాత తిరుమలకి బయలుదేరి వెళ్లనున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, కోలా ఆనంద్ అభిమానులు, శ్రేయోభిలాషులు 30. తేది సాయంత్రం 5 గం. విమానాశ్రయం దగ్గరకు సెక్యూరిటీ కారణం దృష్ట్యా ముందుగానే చేరుకొని హెూమ్ మంత్రి అమిత్ షాకి ఘన స్వాగతం పలకాలని అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సూచించారు. సెక్యూరిటీ కారణాల దృష్ట్యా అందరూ కూడా సాయంత్రం 5.గం లోపల విమానాశ్రయంలోపలకి చేరుకోవాలని కోరారు.


హెూం మంత్రి అమిత్ షా తో కోలా ఆనంద్ (పాతచిత్రం)

## ఘనంగా ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. గత వారం రోజులుగా ప్రతి రోజూ చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహించారు. చివరి రోజైన బుధవారం రాత్రి స్వామిని ప్రత్యేక అలంకరణలకు తోడు మంగళవాయిధ్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవంలో భక్తులు పెద్ద సంక్యలో పాల్గొని మొక్కులు నైవేధ్యాలు చెల్లించుకున్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో

# ముగ్గురు నిందితుల అరెస్టు

**- రూ. లక్ష విలువజేసే నాలుగన్నర కిలోల గంజాయి స్వాధీనం**

**- తిరుపతి డి.ఎస్.పి రవి మనోహర ఆచారి**



**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు చేసినట్లు తిరుపతి డి.ఎస్.పి రవి మనోహర ఆచారి తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం జరిపిన వాహనాల తనిఖీ చేస్తుండగా గంజాయి అక్రమ రవాణాను అలిపిరి పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి డిఎస్పీ రవి మనోహర ఆచారి బుధవారం నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని సంజయ్ గాంధీ కాలనీకి చెందిన లోకేశ్వర రావు కొడుకు ఏ1 నిందితుడు సాతుపతి శ్రీనివాసులు రావు, (21 ) తిరుపతి టౌన్‌లోని కొరమేనుగుంటకు చెందిన వీరబాబు కొడుకు రెండవ నిందితుడు ముత్తా జయచంద్ర (23), అలాగే తిరుపతిలోని ఎం.సి.ఆర్ కాలనీ చెందిన రవి కుమార్ కొడుకు మూడవ నిందితుడు ఇడగొట్టు సొమనాథ్(19) అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో విజిబుల్ పోలీసింగ్ ద్వారా ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను మరింత పెంచాలని, ఎలాంటి అక్రమ రవాణాకు తావు లేకుండా అరికట్టాలని, జిల్లా రద్దీ ప్రదేశాల యందు గట్టి నిఘా ఉంచాలని జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తమ పర్యవేక్షణలో అలిపిరి పోలీసులు నిరంతరం తనిఖీలు చేస్తుండగా ఈ నెల28 వ తేదీన ఉదయం రాబడిన ముందస్తు సమాచారం మేరకు తిరుపతి అలిపిరి సీఐ రామారావు, ఎస్సై రాజశేఖర్, సిబ్బంది బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తుండగా, తిరుపతి పట్టణం, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల వద్ద అనుమానాస్పదంగా కదలికలు ఉన్న ముగ్గురు నిందితులను గుర్తించి, తిరుపతి అర్బన్ తహశీల్దార్ నారాయణ రెడ్డికి సమాచారం అందించి, రెవెన్యూ సిబ్బందితో వారిని సోదా చేసి, వారి వద్ద నుండి 4.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు డీస్పీ తెలిపారు. గంజాయి స్మగ్లింగ్‌ను అడ్డుకొని, నిందితులను అరెస్టు చేయుడంలో విశేష ప్రతిభ కనబరిచిన అలిపిరి సీఐ రామారావు, ఎస్సై రాజశేఖర్, అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అలిపిరి సీఐ రామారావు, ఎస్ఐలు రాజశేఖర్, రామస్వామి అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి హత్యాయత్నం కేసులో నలుగురు నిందతుల అరెస్టు

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్:** వ్యక్తి హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ రవిమనోహర్ ఆచారి తెలిపారు. తిరుపతిజిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కేసు వివరాలను తిరుపతి డిఎస్పీ మీడియా ఎదుట బుధవారం అరెస్టు చేసిన నిందితుల వివరాలను వెల్లడించారు. అందులో ఎ1 నిందితతుడు తిప్పన గిరీష్ చంద్రరెడ్డి ఏ గిరీష్, వయస్సు 47 సంవత్సరాలు, తండ్రి సిద్దా రెడ్డి, ఫ్లాట్ నం. 502,5వ అంతస్తు, శ్రీనివాస నిలయం అపార్ట్‌మెంట్, ఎదురుగా. ప్రస్తుత కార్యాలయం, ఎన్జీఓస్ కాలనీ, తిరుపతి పట్టణం, జిల్లా అన్నారు. బి 2 మాచవరం శ్రీ లక్ష్మి, వయస్సు 49 సంవత్సరాలు, కేరాప్ గిరీష్ చంద్ర రెడ్డి ఏ గిరీష్, ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, శ్రీనివాస నాలయం అపార్ట్‌మెంట్, ఎదురుగా. ఎన్జీఓస్ కాలనీ, తిరుపతి పట్టణం, జిల్లా అని , సీ 3. కొర్లగుంట రమేష్, వయస్సు 36 సంవత్సరాలు, తండ్రి జయరామి రెడ్డి, అనుపల్లి, రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా అని అలాగే డీ4. తాడవం ధర్మలింగం కేశవన్ ఏ నవీన్, వయస్సు 41 సంవత్సరాలు, తండ్రి ధర్మలింగం, పాడిపేట, తిరుపతి రూరల్ మండలం, జిల్లా అని వివరించారు. దీంతోపాటు కేసు వివరాలను తెలియజేశారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం అలిపిరి పోలీస్ స్టేషన్ నందు తిరుపతి డిఎస్పి రవి మనోహర ఆచారి గారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా తిరుపతి డిఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ ఉదయం 06-30 గంటల ప్రాంతంలో ఎన్.వెంకట శివారెడ్డి, వయస్సు 65 సం,.లు, ఫ్లాట్ నెం: 501, శ్రీ శ్రీనివాస నిలయం ఎన్జీఓస్ కాలనీకి చెందిన అతను మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా అతని వెనక నుంచి ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి మొద్దు కత్తితో తలపైన కొట్టి హత్యాయత్నం చేశారు. బాధితుడు వెంకటశివారెడ్డికి అదే అపార్ట్మెంట్ తన ఇంటి ఎదురుగా ఫ్లాట్ నెం: 502 లో నివాసం ఉంటున్న ఎ1 నిందితుడు తిప్పన గిరీష్ చంద్రారెడ్డికి గత కొద్దిరోజులుగా గొడవలు ఉన్నాయి. తిప్పన గిరీష్ చంద్రారెడ్డి చీటింగ్ కేసులలో ముద్దాయి అయినందున తనకి అప్పు ఇచ్చినవారు తరుచు తన ఇంటికి వచ్చి, తను లేకపోవడంతో ఎదురు ఇంట్లో ఉన్న వెంకట శివారెడ్డిని అడిగేవారు. వారికి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వండి అని సలహా ఇస్తున్నాడని శివారెడ్డి పై కక్ష పెంచుకున్న గిరీష్ చంద్ర రెడ్డి, అతని భార్య బి2 శ్రీలక్ష్మి కలసి అతని చపాలనే ఉద్దేశముతో సీ3 రమేష్, డీ4 కేశవన్ ఏ నవీన్‌తో చేతులు కలిపి వారికి డబ్బులు ఇచ్చి వెంకటశివారెడ్డిని చంపమని చెప్పగా, డీ4 కేశవన్ ఏ నవీన్ వద్ద ఉన్న అతని బావమరిది సాయి గణేశ్ బాలాజి అను వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి మొద్దు కత్తితో వెంకట శివారెడ్డి తలపైన కొట్టి హత్యాప్రయత్నం చేసి పారిపోయారన్నారు. తిరుపతి జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా శాంతిభద్రతల అదనపు ఎస్పీ పి. కులశేఖర్ పర్యవేక్షణలో ఈ హత్యా ప్రయత్నం కేసులో నిందితులను ఈ నెల 28వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు అలిపిరి బాలాజీ లింక్ బస్టాండ్ వద్ద అలిపిరి పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి 3 సెల్ ఫోన్స్ స్వాధీనము చేసుకొని, వారిని రిమాండుకు తరలిస్తున్నట్లు తిరుపతి సబ్-డివిజన్ యస్.డి.పి.ఓ. రవి మనోహర ఆచారి తెలిపారు. ఈ కేసులు ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన అలిపిరి సీఐ రామారావు, ఎస్సైలు రాజశేఖర్, రామస్వామి, ఐడి పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో కలిపిన సీఐ రామారావు, ఎస్ఐలు, అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## వైవిబి రాజేంద్రప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ జన్మదిన సందర్భంగా ఉయ్యూరులో ఆయన స్వగృహం నందు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, సింగంశెట్టి దయాకర్, నరహరి ప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని రకాల ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి

## - జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు: జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల సీఈవో ముఖేష్ కుమార్ మీనా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్ల గురించి సమీక్ష చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటిం గ్ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం అయిన శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన భద్రతా చర్యల గురించి, జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా సమస్య ఆత్మక గ్రామాలను ట్రబుల్ మాంగర్లను గుర్తించాము, ఇప్పటికే కొంతమందిని బైండోవర్. ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎస్కార్టు, షాడో పార్టీలను ఏర్పాటు చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ, వారి ఇళ్ల వద్ద సిసి కెమెరాలను అమర్చడం ద్వారా 24/7 నిరంతర నిఘా ఏర్పాటు. అలాగే కౌంటింగ్ కేంద్రం వద్ద పరిసర ప్రాంతాలలో మూడంచెల భద్రత వ్యవస్థ.. కౌంటింగ్ కేంద్రం, ఇన్నర్ కార్డెన్, ఔటర్ కార్డెన్ ల వద్ద 25 చెక్పోస్టులను ఏర్పాటు చేసి అన్ని ఎంట్రీ/ఎగ్జిట్ గేట్ల వద్ద నిరంతరం 250 మంది సాయుధ బలగాలతో విస్తృతమైన తనిఖీలు చేస్తూ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు. జిల్లా వ్యాప్తంగా 173 మొబైల్ పార్టీలు, 53 ఎస్కార్ట్ టీం లను మొహరించి శాంతి భద్రతల పరిరక్షణ. పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకు 141 మంది అరెస్టు, 54 హిస్టరీ సీట్లు ఓపెన్. జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు, నాకాబంది లు, కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఫ్లాగ్ మార్చ్ లు, మాబ్ ఆపరేషన్- మాక్ డ్రిల్‌లు నిర్వహించి




అసాంఘిక శక్తులకు తీవ్ర హెచ్చరికలు ఇస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 600 మంది బైండోవర్. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం గ్రామ సందర్శనలు గ్రామసభలు రాత్రిపూట బస చేయుట వంటి కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు. సమస్యాత్మక ప్రాంతాలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెంపు. ఈ విధంగా ముందుకు వెళుతూ తిరుపతి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు తీసుకున్నామని, ఫలితంగా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేస్తామని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు రాష్ట్ర ఎన్నికల సీఈవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతిభద్రతలు, జిల్లాలోని ఆర్వోలు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి, పరిశీలించిన జిల్లా ఎస్పీ

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును బుధవారం నాడు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. విధి నిర్వహణలో ఉన్న మూడంచెల భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. కౌంటింగ్ సమీపిస్తున్న కొద్ది నూతన ఉత్సాహంతో మరింత జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండరాదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రతలు, శ్రీనివాసరావు సాయుధ దళం, డీఎస్పీలు, సీఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాలో అప్రమత్తత అవసరం

## - నగర కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో నీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, క్లోరినేషన్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి లీకేజీలు నివారణ, నీరు కలుషితం కాకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా క్లోరిన్ పరీక్షలను కమిషనర్ తనిఖీ చేశారు. బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని తితిదే కళ్యాణ మండపం వద్దనున్న టీఎస్ఆర్ ట్యాంక్, గిరింపేట వద్దనున్న సబ్ జైల్ సంప్‌లోని నీటికి ఆర్సీ పరీక్షలను తనిఖీ చేసి, ట్యాంకు నీటిలో క్లోరిన్ శాతాన్ని స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్



మంచి నీటి క్లోరినేషన్ పరీక్షలను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ అరుణ

మాట్లాడుతూ... నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నీటి సరఫరా చేస్తున్న అన్ని ప్రాంతాల్లోనూ ఆర్సీ పరీక్షలు రోజూ నిర్వహించాలన్నారు. ప్రధానంగా నీటి సరఫరా జరిగే మొదటి, చివరి పాయింట్ల వద్ద క్లోరిన్ శాతాన్ని లెక్కించాలన్నారు. ఏమైనా తేడాలు ఉంటే సత్వరం సరి చేయాలన్నారు. వార్డుల వారీగా నీటి సరఫరా పైపుల్లో లీకేజీలను గుర్తించి నివారించాలన్నారు. ఎక్కడా నీరు కలుషితమయ్యే అవకాశాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలోని శుద్ధనీటి కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, ఏఈలు రజని, లోకేష్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో మరో నూతన పరిశ్రమ ప్రారంభం

## - రష్యాకు చెందిన తొలి భారతీయ ఉత్పత్తి కేంద్రం

**శ్రీసిటీ, మేజర్ న్యూస్:** శ్రీసిటీలో రష్యా కు చెందిన ప్రముఖ కుయిబిషెవ్ అజోట్ పిజెఎస్సి అనుబంధ సంస్థ కుయిబిషెవ్ అజోట్ ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నూతన పరిశ్రమ బుధవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. చెన్నైలోని రష్యన్ కాన్సుల్ జనరల్ ఒలేగ్ ఎన్ అవదీవ్ లాంఛనంగా దీనిని ప్రారంభించగా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కుయిబిషెవ్ అజోట్ (శ్రీసిటీ) మేనేజింగ్ డైరెక్టర్ అలెగ్జాండర్ గెరాసిమెంకో, డైరెక్టర్ పి.బి. రమేష్, కుయిబిషెవ్ అజోట్ పిజెఎస్సి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు చెందిన పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవదీవ్ మాట్లాడుతూ, 2019లో తన శ్రీసిటీ సందర్శనను గుర్తుచేసుకున్నారు. శ్రీసిటీ పారిశ్రామిక నగరం ప్రత్యేకతలు, వ్యాపారానుకూల వాతావరణం అద్భుతమంటూ కొనియాడారు. శ్రీసిటీలో ప్లాంట్ ఏర్పాటు చేయాలనే కుయిబిషెవ్ అజోట్ నిర్ణయాన్ని స్వాగతించిన ఆయన, కంపెనీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. రష్యన్ కాన్సుల్ జనరల్‌ను స్వాగతించిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కుయిబిషెవ్ అజోట్ ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ సంస్థ శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబంలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇది మొదటి రష్యన్ కంపెనీగా పేర్కొన్న ఆయన, కాన్సుల్ జనరల్ చొరవతో మరిన్ని రష్యన్ కంపెనీలు ఇక్కడకు వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్ విభాగంలో శ్రీసిటీలో ఇది నాల్గవ కంపెనీ కావడం వలన, ఆ రంగంలోని పరిశ్రమలకు అనుకూల పర్యావరణ వ్యవస్థ ఇక్కడ నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గెరాసి మెంకో మాట్లాడుతూ భారతదేశంలో తమ తొలి తయారీ కేంద్రమైన శ్రీసిటీ ప్లాంట్ ప్రాముఖ్యతను వివరించారు. ఇది దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో పాలిమైడ్, వివిధ రకాల ఇంజనీరింగ్ ప్లాస్టిక్‌లను ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ ఉత్పత్తులను ఆటోమోటివ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ గూడ్స్, డిఫెన్స్, రైల్వే తదితర రంగాలలో విస్తృతంగా వినియోగిస్తారని చెప్పారు. భారత్ మార్కెట్ డిమాండ్, వ్యాపార అనుకూల విధానాలు, చెన్నై సమీపంలో అన్ని వసతులతో శ్రీసిటీ లొకేషన్, శ్రీసిటీ యాజమాన్యం సహకారం వంటి అంశాలు తమ పరిశ్రమ స్థాపనకు శ్రీసిటీ ఎంపికకు కారణాలుగా ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో రూ. 95 కోట్ల ప్రారంభ పెట్టుబడితో 3 ఎకరాల్లో ఈ ప్లాంట్ ను నిర్మించారు. 15 వేల టన్నుల ప్రారంభ వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేసే ప్రణాళికలతో నెలకొల్పిన ఈ ప్లాంట్ ద్వారా మహీంద్రా, మారుతీ సుజుకీ వంటి అగ్రశ్రేణి ఆటోమోటివ్ తయారీ పరిశ్రమలు, సిమెన్స్, ష్నీడర్, గోద్రెజ్ వంటి ఎలక్ట్రిక్ పరిశ్రమలు, భారతీయ రైల్వేలు, రక్షణ రంగాలలోని కీలక సంస్థలతో సహా పలు ప్రతిష్టాత్మకమైన ఖాతాదారులకు సేవలు అందించనుంది. రష్యా, జర్మనీ, చైనాలో ఉత్పత్తి సదుపాయాలను కలిగివున్న కుయిబిషెవ్ అజోట్, అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్ లో తన స్థానాన్ని కొనసాగించే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ప్లాంట్ ఏర్పాటు చేసింది. శ్రీసిటీలో కాన్సుల్ జనరల్ పర్యటన, నూతన పరిశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రష్యన్ కాన్సుల్ జనరల్, అనంతరం శ్రీసిటీలో పర్యటించి ప్రస్తుత పారిశ్రామిక పురోగతిని వీక్షించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా పలు అంశాలను ఆసక్తిగా ఆరా తీశారు.

# గంగమ్మకు దొడ్ల కరుణాకర్ రెడ్డి సారె

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తుమ్మలగుంటలో వెలసిన గ్రామ దేవత గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిపై అత్యంత భక్తి భావంతో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయపద్ధంగా బుధవారం అమ్మవారికి సారె సమర్పించారు. తుమ్మలగుంటలో గంగమ్మ జాతర అత్యంత వేడుక నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ గాజులతో కూడిన సంప్రదాయ సారెతో ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం సారెను అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే వెయ్యి కళ్ల దుత్తలను నెత్తిన పెట్టుకొని ఆలయ ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిరుదుల సిద్ధారెడ్డి, తులసి రామ్ రెడ్డి, రాధా రాయల్, చంగల్ రమానాయుడు, శ్రీనివాసులు రాయల్, నవీన్ రాయల్, సురేష్ భాస్కర్ రెడ్డి, రేవంత్, శీను, మధురమోహన్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, కృష్ణ, ముకేశ్ రెడ్డి పాల్గొన్నారు.



గంగమ్మకు సారెను సమర్పించి పూజలు నిర్వహిస్తున్న దొడ్ల కరుణాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు

## వైభవంగా శ్రీ ప్రసన్న పంచముఖి ఆంజనేయస్వామి వార్షికోత్సవం


పూజలు నిర్వహిస్తున్న ఉభయ దారులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాకమాం బాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న పంచముఖ ఆంజనేయస్వామి వార్షికోత్సవపు వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. మాకమాంబాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న పంచముఖ ఆంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవం వేడుకలను సోమవారం నుండి ప్రజలు జరుపుకుంటున్నారు. రెండవ రోజు బుధవారం ఉదయం స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం ఉదయదారులు గా బోడి రెడ్డి ఆదిలక్ష్మి సుబ్రహ్మణ్యం రెడ్డి దంపతులు వ్యవహరించారు.

## బాబు, పవన్ గెలవాలని పూజలు


సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో జనసేన నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అఖండమైన మెజారిటీతో గెలవాలని. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసరికొత్త ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగాలని. ఈ కార్యక్రమంలోజిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటినగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గం సంయుక్త కార్యదర్శి అన్నామలై, కార్వేటినగరం టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు.

## వైభవంగా ముగిసిన గంగజాతర్లు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** మండలంలో పలు గ్రామాల్లో గంగ జాతర వైభవంగా నిర్వ హించారు. కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ చిన్న దళితవాడ, పెద్ద దళితవాడ, కే ఎం పురం గ్రామాలలో మంగళవారం అర్ధరాత్రి అమ్మవారి ప్రత్యేక అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి విచిత్ర వేషాలతో ఆకట్టు కొనే విధంగా నిర్వహించారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న - ఎంజీ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట మండలం అత్తూరు గ్రామంలో ఘనానగా నిర్వహించిన గంగమ్మ జాతర. ఈ జాతరలో స్థానిక ప్రజలు గంగమ్మకు పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతర కార్యక్రమంలో రేణిగుంట టిడిపి యువ నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డీ పాల్గొన్నారు. వీరికి అత్తూరు యువత పునీత్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అత్తూరు టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి హరి రెడ్డి, నీలకంఠేశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సహదేవ్ రెడ్డి, అంబికాపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతకు డాక్టర్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం జాగ్రఫీ విభాగం పరిశోధన విద్యార్థి కె శ్వేతకు డాక్టర్ ప్రధానం చేశారు. ఆమె రిటైర్డ్ ప్రొఫెసర్ జి.జయ చంద్రారెడ్డి పర్యవేక్షణలో మెర్ఫాలాజికల్ స్టడీ ఆఫ్ పులియేరు రివర్ బేసిన్, అనంతపురం ఏపీ యూజింగ్ రిమోట్ సెన్సింగ్ అండ్ జిఐఎస్ అనే అంశంపై పరిశోధన పత్రాలు సమర్పించారు. దీనికి ఆమెకు డాక్టర్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## అన్నదానానికి విరాళం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో జరుగుతున్న అన్నదానానికి బెంగళూరుకు చెందిన స్కందన్ మరియు లావిష్క ఇద్దరు కలసి లక్షా పదకొండువేల నూటపదహారు రూపాయలను కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి కి ఇవ్వడం జరిగింది.వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట ప్రధాన అర్చకులు,దేవాలయ సూపరింటెండెంట్ రామనాథం.టెంపుల్ ఇన్స్పెక్టర్ వీరకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చందమామల కోటయ్య

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ ఎమ్మెస్సార్ చెంచులక్ష్మి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య బుధవారం రాష్ట్ర యానాది సంక్షేమం మహాకూటమి రాష్ట్ర ఉప అధ్యక్షులుగా ప్రమాణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యానాది



సంక్షేమ మహాకూటమి గత మూడు సంవత్సరాలుగా ఈ సంఘాన్ని 34 సంఘాల కలిసి పెట్టడం జరిగింది దీని యానాది సంఘం అందరూ కలిసి ప్రతి నాయకుడు బాధ్యతగా జరపాలని చేసుకున్న నిర్ణయం అందులో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చందమామల కోటయ్యను నియమించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ చెంచులక్ష్మి కార్యాలయంలో సంఘ నాయకులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయటం జరుగుతున్నది కావున యానాదులకి వాళ్లు పనులు గాని బాధ్యతలు సక్రంగా నిర్మిస్తానని ప్రమాణం చేస్తూ కులానికి ద్రోహం చేయనని మైనిపత్తి లాగా తను తను కాలుతూ వెలుతురు ఇచ్చే విధంగా కృషి చేస్తానని గతంలో 37 సంవత్సరాలగా కృషి చేస్తున్నానని చెబుతూ తన విధిహే నిర్మాణ సక్రమంగా చేస్తానని నీతి కోసం నిలబడతా జాతి కోసం పోరాడుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ రవీంద్ర. గాజుల రత్న. టీ మారయ్య. చంగల్ రాయలు. భాస్కర్. సోమయ్య. నాగమ్మ. స్వాతి. మణెమ్మ. లలితమ్మ పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ

– చౌడేపల్లిలో కేంద్ర బలగాల కవాతు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి దుర్గ సముద్రం పంచాయతీ దాదేపల్లిలో కేంద్ర బలగాలచే బుధవారం కవాతు కార్యక్రమం నిర్వహించారు రానున్న ఎన్నికల లెక్కింపులో ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పుంగనూరు రూరల్ సీఐ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. బస్టాండు బజారు వీధి సంత గేటు వీధి మోటారు వీధి దాదేపల్లి తదితర ప్రాంతాల్లో కేంద్ర బలగాలచే కవాతు కార్యక్రమం జరిగింది,మీ పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా ఏవైనా అల్లర్లు జరిగినా,కొత్తవ్యక్తులు అనుమానస్పదంగా,మారణాయుదాలతో తిరుగుతుంటే మా దృష్టికి తీసుకొనిరావాలని,మీ క్షేమమే –మా బాధ్యత అని పుంగనూరు రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యస్సై పతాప్ రెడ్డి, కానిస్టేబుళ్ళు, సి.ఐ.యస్.యఫ్ బలగాలు పాల్గొన్నాయి.

## పార్టీ అభ్యున్నతి కోసం సమష్టిగా కృషి చేయాలి

– జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ కలికిరి నారాయణస్వామి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అందరూ సమష్టిగా కృషి చేయలే కానీ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగ చర్చించుకోవడం బాదేస్తుందని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ కలికిరి నారాయణస్వామి ఆవేదన చెందారు. బుధవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ బాబు పై పూతలపట్టు నియోజకవర్గ సీనియర్ నాయకురాలు సునీలమ్మ ఇష్టానుసారంగా విమర్శించడం సరికాదు అన్నారు. ఏదైనా అంతర్గత వ్యవహారాలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం వదిలి బహిరంగ విమర్శలు చేయడం సరికాదు అన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ బాబు, ఎంపీ అభ్యర్థి జగపతి అధిష్టానం అభ్యర్థులుగా ప్రకటించిందని వారికి మనం గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారి సేవలను పార్టీకి వినియోగించుకొని పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇకనైనా అంతర్గత వ్యవహారాలు పక్కనపెట్టి అందరూ ఐక్యంగా పార్టీ కోసం పనిచేయాలని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా మీడియా కోఆర్డినేటర్ కలికిరి నారాయణస్వామి

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఏపీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ మాధవి, ప్రభుత్వ విప్ ప్రసాద్ రాజు, ఆట సందీప్, ఎమ్మెల్సీ రఘువోత్తమ రెడ్డిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## పులివర్తి నానికి టీడీపీ నాయకుల పరామర్శ

**శ్రీకాళహస్తిరూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గం టీడీపీ నాయకులు చంద్ర గిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిని పరామ ర్శించారు, ఆయనను క్లస్టర్ టు ఇంచార్జ్ బత్తిరెడ్డి, టీడీపి సీని యర్ నాయకులు మదన్మోహన్ నాయుడు, మండల బీసీ అధ్య క్షులు సురేంద్ర యాదవ్, జగదీ శ్వర్ రెడ్డి, మాధవయ్య బాలాజీ, గోపాల్, వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పరామర్శించారు.



పులివర్తి నానిని పరామర్శిస్తున్న శ్రీకాళహస్తి టీడీపీ నాయకులు

## గంగమ్మ తల్లి సేవలో సత్యవేడు వైసీపీ అభ్యర్థి



గంగమ్మ జాతర సందర్భంగా రాజేష్‌ను సన్మానిస్తున్న వైకాపా నాయకులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నారాయణవనం మండలం నైనార్ కండ్రిగ గంగమ్మ జాతర లో సత్యవేడు వైసీపీ అభ్యర్థి నూక తోటి రాజేష్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు రాజేష్ ను ఘనంగా సన్మానించి సత్కరిం చారు. గంగమ్మ తల్లి దీవెనలు రాజేష్ కు ఎల్లప్పుడూ ఉండాలని వారు దీవించారు. అనంతరం రాజేష్ అమ్మవారికి కొబ్బరికా యలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి రాష్ట్రంలో తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో నారాయణవనం మండల కన్వీనర్ సొరకాయలు, నయనారు కండ్రిగ సర్పంచ్ బాలాజీ రెడ్డి, ఎంపీటీసీలు మహేష్, రవి, సర్పంచ్ నాగూర్, కైలాస కోన చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్, నాయకులు సాయి రవి, కిరణ్, రమణ, ధర్మ, ఎలుమలై తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చిన్నకొండామర్రి గంగ జాతర

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండామర్రిలో బుధవారం ఘనంగా గంగ జాతరను నిర్వహించారు రెండు రోజులపాటు జరిగిన జాతరలో పలు కార్యక్రమాలు జరిగాయి. మంగళవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు తమిళనాడు కర్ణాటక నుంచి వివిధ కళాకారులు తరలివచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ జాతరకు నృత్యాలు ఆకర్షనీయంగా నిలబడ్డాయి. తెల్లవారుజామున మహిళలచే దీపారాధన విశేష దర్శనము జరిగాయి. ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ జాతరను గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు జాతరను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రతి వీధిలోను మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ రంగురంగుల పూలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు అమ్మవారిని చూసేందుకు ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు గ్రామస్తులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.



## గిరిజన విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పూసల వీధి కోనేరు సమీపంలో ఉన్న ఈశ్వరయ్య కాలనీలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న సుమారు 30మంది గిరిజన విద్యార్థులకు గురువారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్, సంఘ సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు విద్యా సామాగ్రి అందజేశారు. గిరిజన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. పేద విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని కోటేశ్వరబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల భరద్వాజతీర్థంలో కూడా గిరిజన విద్యార్థులకు విద్యా సామాగ్రి అందచేసినట్లు ఆయన గుర్తు చేశారు. శ్రీకాళహస్తి మండలంలో మరింత మంది పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందచేయనున్నట్లు కోటేశ్వరబాబు తెలిపారు.



విద్యాసమాగ్రి పంపిణీ చేస్తున్న దాత

## రాత్రివేళ ఇంటి దొంగతనం చేసే కరుడుగట్టిన

# పాత నేరస్తుడి అరెస్ట్

- రూ.8.50 లక్షల విలువజేసే 138 గ్రాముల బంగారు నగలు స్వాధీనం
- నేర విభాగం ఏఎస్పీ విమలకుమారి

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో రాత్రివేళ ఇంటి దొంగతనం చేసే కరుడుగట్టిన పాతదొంగను అరెస్ట్ చేసినట్లు నేర విభాగం ఏఎస్పీ విమలకుమారి తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు వివరాలను జిల్లా నేర విభాగపు అదనపు ఎస్పీ వెల్లడించారు. స్థానిక నెహ్రూ నగర్‌కు చెందిన పులి నరేష్ (42) చిన్నతనం నుండి తన మిత్రులు కల్లూరి జగదీష్ కుమార్, దాము, జెమిని గణేష్‌లతో కలిసి గతంలో అనేక దొంగతనాలకు పాల్పడ్డారు. గతంలో చేసిన దొంగతనం కేసుల్లో ఇతడిని తిరుపతి ఈస్ట్, వెస్ట్, యూనివర్సిటీ, గాజుల మండ్యం, శ్రీకాళహస్తి, ముత్యాలరెడ్డి పల్లి, అలిపిరి, రేణిగుంట, పెనుమూరు, రైల్వే కోడూర్, వెదురు కుప్పం, పుత్తూర్, నగరి, రేణిగుంట పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి చోరీ సొత్తులు రికవరీ చేసి జైలుకు పంపినారు. జైలు నుండి బయటకు వచ్చి మళ్లీ తన ప్రవర్తన మార్చుకోకుండా గత మూడు నెలలలో తిరుపతి, శ్రీకాళహస్తి చుట్టుపక్కల ప్రాంతాల్లో 6 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డాడు. పోలీసులు పథకం ప్రకారం పక్క ప్రణాళికతో బుధవారం తిరుపతి అలిపిరి-చెర్లోపల్లి (జూ పార్క్ రోడ్డు) రోడ్డులోని సైన్స్ సెంటర్ సమీపంలో దొంగను అరెస్ట్ చేసినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. తిరుపతి చుట్టుపక్కల జరుగుతున్న ఇంటి దొంగతనాలపై నిఘా ఉంచి, దొంగలను పట్టుకోవలసిందిగా తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు తమ పర్యవేక్షణలో, తిరుపతి క్రైమ్ డిఎస్పి రవి కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి క్రైమ్ సిఐ మురళి కృష్ణ, క్రైమ్ సిబ్బంది వేర్వేరు బృందాలుగా ఏర్పడి, గాలించి, సదరు దొంగ గురించి రాబడిన సమాచారం మేరకు అరెస్ట్ చేసి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. కేసులను ఛేదించి నిందితుడిని అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ చూపిన క్రైమ్ డిఎస్పి రవికుమార్, సీఐ మురళీకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు గోపి కృష్ణ, బసవరాజు రమేష్, కానిస్టేబుళ్లు మోహన్, ప్రసాద్‌ని జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డులను ప్రకటించారని క్రైమ్ అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి క్రైమ్ డిఎస్పి రవికుమార్, సీఐ మురళీకృష్ణ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏవీయేషన్ విద్యను ప్రవేశపెట్టిన చెన్నైస్ అమిర్త విద్యా సంస్థ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2024-25 "చెన్నైస్ అమిర్త" కళాశాలలో నూతనంగా ఇంటర్నేషనల్ ఏవియేషన్ సర్టిఫికెట్, డిప్లమా, డిగ్రీ కోర్సులను బోధించనునట్లు ఆ సంస్థ చైర్మన్ ఆర్.భూమి నాథన్ తెలిపారు. ఇందుకోసం మలేషియా కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మేనేజమెంట్ తో ఈనెల 17న చెన్నై లో ఇరు సంస్థ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నామని తెలియచేశారు. చెన్నైస్అమిర్త గ్రూప్ చైర్మన్ భూమి నాథన్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా చెన్నై ప్రధాన కేంద్రంగా బెంగళూరు, హైద్రాబాద్, విజయవాడ వంటి నగరలలో తమ కాలేజీలో వేలాది మంది విద్యార్థులకు అత్యంత నాణ్యత ప్రమాణాలతో కూడిన హోటల్ మేనేజ్మెంట్ హాస్పిటాలిటీ కోర్సులను బోధిస్తున్నామ న్నారు. నూతన సాంకేతిక ఆవిష్కరణలతో విద్యార్థులకు వైమానిక రంగ విద్యను అందించడానికి సంకల్పించామన్నారు. మా విద్యా సంస్థలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు పొందాలని సంతోషం వ్యక్తం చేశారు. 27 ఏళ్ల ఎమిరేట్స్ ఇంటర్నేషనల్ సలోన్ క్యూలినేర్ చరిత్రలో భారత్ తొలిసారిగా ఈ బంగారు పతకాన్ని గెలుచుకుందన్నారు. చెన్నై అమిర్త కళాశాల ప్రారంభించిన నాటి నుండి ఈ పద్నాలుగేళ్లలో హాస్పిటాలిటీ మరియు హోటల్మేనేజ్మెంట్ లో డిగ్రీ, డిప్లమా పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో అనేక సంస్థల్లో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.




లోగోలతో కోర్సులు ప్రారంభిస్తున్న విద్యా సంస్థ నిర్వాహకులు

## సరస్వతీ కండిగ గంగమ్మ సేవలో బియ్యపు పవిత్ర రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం సరస్వతీ కండ్రిగ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని శ్రీకాళహస్తి ఎం.ఎల్.ఎ బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇన్చార్జి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్, వైస్ ఎంపిపి శ్రీనివాసులు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్, సర్పంచ్ అయోధ్య, మైరామయ్య, చంద్ర, సుబ్రమణ్యం యాదవ్, హేమంత్, రాఘవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాంబతయ్య యాదవ్, వెంకటేష్, చంద్ర రాజు,జయ్ ముని, చెంగల రాయలు, హరినాథ్, గంగాధరం, గురునాధం, మహేష్, కుషాల్, జీపీ యాదవ్, గంగయ్య యాదవ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



గంగ జాతరలో బియ్యపు పవిత్ర రెడ్డి

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**- 24 గంటలు నిరంతరంగా**
**పోలీసులు, కేంద్ర బలగాలతో బందోబస్తు విధులు**
**- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీ నాడు జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాటి ఇష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ లోని కౌంటింగ్ గదులను సందర్శించి అక్కడి పరిస్థితులను బుధవారం సమీక్షించిన జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు భద్రత ఏర్పాట్లను సి.సి.కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల అధికారులతో మాట్లాడి సిద్ధతను అంచనా వేశారు. మేము ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేందుకు ప్రతిదీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా మరియు పారదర్శకంగా





జరుగుతుందని నిర్ధారించడానికి అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ గదుల్లో ఉన్న సిబ్బందిని ఉద్దేశించి, క్రమశిక్షణ, నిష్పక్షపాత ధోరణి పాటించాలని తెలియజేశారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఓటరు అభిప్రాయం గౌరవించబడాలని అన్నారు. సీసీ కెమెరా పర్యవేక్షణ, సెక్యూరిటీ వ్యవస్థలు కఠినంగా అమలు చేయబడుతుంది. ఎన్నికల ప్రక్రియలో భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఓటరు విశ్వాసాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు తమ విధులు నిర్వర్తించాలని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు ఎన్నికల అధికారుల మధ్య సమన్వయం అత్యంత ముఖ్యమైందని ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగేం దుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేసారు.జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, డీటీసీ, డిఎస్పీ శ్రావణ్‌కుమార్, ఏఆర్ డిఎస్పీ ఇలియాస్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూం వద్ద 24గంటలు భద్రత

**- కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** పోల్డ్ ఈవిఎంలు భద్రపరచిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం ఉదయం సదరు స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలని పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాల కంట్రోల్ రూం నుండి ఈవిఎంలను పరిశీలించారు. సందర్శకుల రిజిష్టర్ నందు సంతకాలు చేశారు. వీరి వెంట చంద్రగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిషాంత్ రెడ్డి ఉన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డీఎస్పీ శ్రీనాథ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. బుధ ˆరం కుప్పం పట్టణంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ పర్యవేక్షణలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిపించాలానే ఉద్దేశంలో భాగంగా మాక్ డ్రిల్ చేపట్టినట్లు తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు, సంఘ విద్రోహ చర్యలకు ప్రజలు పాల్పడవద్దని హెచ్చరించారు. గొడవలు జరిగితే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో ప్రజలకు వివరించారు. ఎన్నికల ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహణకు అనుమతులు లేదని అన్నారు. శాంతియుతంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు జిల్లా పోలీసులు యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలన్నారు.







# వైభవంగా వేణుగోపాల స్వామి ధ్వజారోహణం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం ధ్వజావరోహణం వైభవ్వేతంగా ప్రారంభమైంది. పండితులు గరుడ ధ్వజ పటానికి వాస్తు శుద్ధి క్షీర జలం ధ్వజ ప్రతిష్ట రక్షాబంధనం బేరి తడనం నవ సంధి, ధ్వజస్తంభ ఆరాధన, గరుడాష్టకం కార్యక్రమాలను కర్కాటక లగ్నం ముందు వైగాన ఆగమ శాశ్వతంగా నిర్వహించారు. దేవేరుల సమ్మెతుడైన స్వామి పాలు పెరుగు తేనె హరిద్రవం నారికెల జలం సుగంధద్ర ద్రవ్యాలతో స్థాపన తిరుమంజనం నిర్వహించారు. ఉభయ నాంచార్లసమేతుడైన స్వామివారికి ఊంజల సేవ సేద తీరారు. స్వామివారు పెద్ద శేష వాహనంపై దర్శనం కల్పించారు. వేణుగోపాల స్వామి బుధవారం రాత్రి స్వామి వారు వైకుంఠనాథుని అవతారంలో పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాజమండ్రి నుంచి కోలాటాలు భజన కోలాహలంగా నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబు, షరాబు రమేష్ కుమార్, ప్రధానార్చకులు దాశరధి, గోపాలచార్యులు, తరుణ్, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, ఓజిలి. వెంకటగిరి నియోజక వర్గం నుండి బాలాయపల్లికి ఇంచార్జ్‌లు కావలెను. మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116